POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి
2

వార్షిక చందా
300/-రూ॥

# బదర్

వార పత్రిక

The Weekly
BADAR
Qadian
TELUGU

సంచిక
11

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

16 మార్చి 2017, 16 జమాది ఉస్సాని 1438 హి.ఖ, 16 అమాన్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**అల్లాహ్ తాలా నాకు పదే పదే సందేశము నిస్తున్నాడు. అతడు నా కీర్తి ప్రతిష్టలను వృద్ధి చేయును. నా అభిమానమును ప్రజల హృదయాలలో స్థిరపర్చును, నా ఈ జమాఅత్‌ను ప్రపంచమంతట వ్యాపింపజేయును, అన్ని వర్గాల వారిపై నా వర్గము వారికి విజయమును ప్రసాదించును, నా వర్గపు ప్రజలు విజ్ఞానం, వివేకంలో ఎంతగా వృద్ధి చెందెదరనగా, తమ సత్యతతో కూడిన తేజస్సు మరియు ఆధారములు, నిదర్శనముల ద్వారా వ్యతిరేకుల నోరు మూయించెదరు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి సేద తీర్చుకొనును, ఈ జమాఅత్ చాలా వేగముగా వృద్ధి చెందును. వికసించును, ఫలములనిచ్చును, చివరికి ప్రపంచమును తమ ఆధీనములోకి తీసుకొనును.**

## ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునదేమనగా, వారి వద్ద హెచ్చరికలతో కూడిన భవిష్యవాణులు కేవలం రెండు మాత్రమే గలవు. అంతేగాకా ఆ భవిష్యవాణులలో భయపెట్టు, కంపితులను చేయు నిబంధనలు ఉన్నందునే అవి పూర్తి కావడంలో కొంత మేరకు అలస్యం అయినవి. ఈ హెచ్చరికలతో కూడిన భవిష్యవాణులు అల్లాహ్ ప్రాచీన సాంప్రదాయము ప్రకారం దైవానుగ్రహమును కోరుచు పశ్చత్తాప్తము చెందినచో, దాన ధర్మాలు చేసినచో శిక్ష తప్పిపోవును. కాని వాటికి భిన్నముగా కొన్ని వేల భవిష్యవాణులు పూర్తి అయినాయి. అందుకు సాక్షులుగా కేవలం ఒక వర్గము వారే కాకుండా అనేక వర్గాలకు చెందిన కొన్ని లక్షల మంది ప్రజలు ఉన్నారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా నా సత్యతను గూర్చి సాక్ష్యమిచ్చుటకు తప్పక ముందుకు వచ్చెదరు. కొన్ని లక్షల మంది సాక్షుల మధ్య కొన్ని వేల భవిష్యవాణులు ఎంతో వైభముగా పూర్తి గావించబడినను, వాటిని లెక్క చేయకుండా, వాటితో ప్రయోజనం పొందకుండా కేవలం అల్లాహ్ ప్రాచీన సాంప్రదాయం ప్రకారం హెచ్చరికలతో కూడిన ఒకటి, రెండు భవిష్యవాణులు వాటి నిర్ణయిత సమయానికి ఆలస్యముగా పూర్తి గావించబడినను ఆ రెండింటినే పదే పదే ప్రవేశపెట్టుచూ నన్ను నిందించాలని చూడడం ఇది ఎంత వరకు సమంజసమగును. ఒకవేళ దీనినే ప్రమాణికముగా భావించినచో ఏ ప్రవక్త యొక్క ప్రవక్తుత్వం ఆమోదయోగ్యముగా నిలబడదు. ఎందుకనగా ఇలాంటి సంఘటణలు సుమారు ప్రవక్తలందరి కాలంలో తారసపడును. అందువలనే ఇలా తప్పడు ప్రమాణికముతో చూసేవారు సత్యానికి, ధర్మానికి శత్రువులని నేను తెలుపుచున్నాను. ఒకవేళ ఈ రోజు కూడ ఎవరైనా సహృదయులై నా చెంతకు చేరినచో వారి సంకోచములను నివృత్తి చేయుటకు నేను సిద్ధముగా యున్నాను. అంతేగాకా అల్లాహ్ తాలా నా సత్యతను ఉదయించే సూర్యుని వలే ఒక సైన్యం వంటి భవిష్యవాణుల ద్వారా నిరూపించిన విషయమును కూడ వారికి చూపెదను. ఈ మూర్ఖపు మౌల్వీలు తమ కన్నులను కావాలని మూసుకున్నచో మూసుకోనియ్యండి. వారి వలన సత్యానికి ఎలా నష్టము వాటిల్లును?. కాని తప్పకుండా ఒక సమయం ఆసన్నమగును. కాదు కాదు ఆ సమయం అతి సమీపంలోనే యున్నది. ఫిరౌన్ స్వభావం గల వారెందరో నా ఈ భవిష్యవాణులను క్షుణ్ణముగా పరిశీలించి తమను తాము మునిగిపోకుండా కాపాడుకొందురు. నేను అనేక దాడుల ద్వారా నీ సత్యతను ప్రజల హృదయాలలో స్థిర పర్చెదనని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు.

ఓ మౌల్వీలారా! ఒకవేళ మీకు అల్లాహ్‌తో పోరాడు సామార్థ్యం ఉన్నచో పోరాడి చూపండి. నా కన్న ముందు ఒక నిస్సహాయుడైనా మరియమ్మ కుమారుడు ఏసుతో యూదులు హీనంగా ప్రవర్తించలేదా? తమ అభిప్రాయాలను అనుసరించి ఏ విధముగా వారిని సిలువపై శిక్షించడానికి ప్రయత్నించారో తెలియదా?. కాని అల్లాహ్ తాలా వారిని ఆ శిలువపై మరణించకుండా కాపాడినాడు. ఆ కాలంలో వారిని ఒక మోసకారిగా, ఒక ద్రోహిగా భావించేవారు. కాని నేడు వారి వైభవం అభిమాన రూపంలో ప్రజల హృదయాలలో ఎంతగా స్థిరపడినదనగా 40 కోట్ల మంది ప్రజలు వారిని దేవుడుగా ఆరాధిస్తున్నారు. వాస్తవానికి ఒక మానవున్ని దేవుడిని చేసి వారు పాపమును మూటగట్టుకున్న కూడ, యూదులు ఏ మరియమ్మ కుమారుడైన ఏసును ఒక అసత్యుని వలే తమ పాదాల క్రింద అణగతొక్కుటకు ప్రయత్నించినారో ఆ మరియమ్మ కుమారుడైన ఏసు నేడు ఎంతటి కీర్తిని గడించాడనగా 40 కోట్ల మంది ప్రజలు అతని ముందు మోకరిల్లుచుండగా, పెద్ద పెద్ద చక్రవర్తులు వారి కీర్తి ముందు శిరస్సు వంచెదరు. యూదులకు ఇంతకు మించిన చెంపపెట్టు మరొకటి యుండునా?. అందుకే మరియమ్మ కుమారుడైనా ఏసు వలే విగ్రహారాధనను వృద్ధి చేయువానిగా నన్ను చేయకుమని నేను అల్లాహ్ తాలాతో దుఆ చేసినాను. అల్లాహ్ తాలా అలా జరుగకుండా చూడుననే గట్టి నమ్మకం నాకు గలదు. అంతేగాకా అల్లాహ్ తాలా నాకు పదే పదే సందేశము నిస్తున్నాడు. అతడు నా కీర్తి ప్రతిష్టలను వృద్ధి చేయును. నా అభిమానమును ప్రజల హృదయాలలో స్థిరపర్చును, నా ఈ జమాఅత్‌ను ప్రపంచమంతట వ్యాపింపజేయును, అన్ని వర్గాల వారిపై నా వర్గము వారికి విజయమును ప్రసాదించును, నా వర్గపు ప్రజలు విజ్ఞానం, వివేకంలో ఎంతగా వృద్ధి చెందెదరనగా, తమ సత్యతతో కూడిన తేజస్సు మరియు ఆధారములు, నిదర్శనముల ద్వారా వ్యతిరేకుల నోరు మూయించెదరు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి సేద తీర్చుకొనును, ఈ జమాఅత్ చాలా వేగముగా వృద్ధి చెందును. వికసించును, ఫలములనిచ్చును, చివరికి ప్రపంచమును తమ ఆధీనములోకి తీసుకొనును. ఎన్నో అడ్డంకులు వచ్చును, కష్టాలు ఎదురవ్వును. కాని వాటన్నింటిని అల్లాహ్ తాలా దూరం చేయును. తన వాగ్ధానమును తప్పక నెరవేర్చును. మరల అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి ఇట్లు తెలిపెను: నేను నీకు శుభములపై శుభముల నొసంగెదను, ఎంతగా ననగా చక్రవర్తులే నీ దుస్తువుల నుండి శుభములను అన్వేషించెదరు. +

కావునా ఓ ఆలకించు వారా! ఈ విషయములను శ్రద్ధతో ఆలకించుము. ఈ ముందస్తు భవిష్యవాణులను తమ ఇనుప పెట్టెలో దాచుకొనుము. ఇది దైవ వాక్కు. ఒకరోజు నిశ్చయముగా పూర్తి గావించబడును. నేను స్వయముగా ఏ పుణ్య కార్యమును (దైవానుగ్రహము లేనిదే) తలపెట్టలేను. నేను చేయదలచిన ధార్మిక సేవనంతయు చేయలేక పోయాను. ఈ కార్యములో నాకు నేను కేవలం ఒక కూలి వాడిగా భావించు కొనుచున్నాను. కేవలం దైవానుగ్రహం వలనే నేను ఈ సేవ చేయగలిగాను. ఏ ప్రావీణ్యత లేని నాలాంటి ఒక దీనుడిని ఎన్నుకొని ఇంతటి సౌభాగ్యమును అనుగ్రహించినందుకు సర్వ శక్తి మంతుడు, కరుణా ప్రపూర్ణుడైనా ఆ అల్లాహ్‌కు వేల వేల కృతజ్ఞతలు తెలియ జేయుచున్నాను.

(తజల్లియాతే ఇలాహి, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 407)

---

\+ బ్రహ్మాదృష్టి (ఆలమే కష్ఫ్‌లో) ద్వార గుర్రములపై ప్రయాణం చేయుచున్న కొందరు చక్రవర్తులను నాకు చూపించడం జరిగినది. నీ అనుసరణ బాధ్యతల భారంను వీరు తమ మెడలపై మోయుదురని, ఫలితముగా వీరికి శుభములు అనుగ్రహింప బడునని కూడ వారిని గూర్చి నాకు తెలుప బడినది.

☆☆☆☆☆

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం: -

### అహ్మదియ్యా జమాఅత్ అవశ్యకత

**మార్చి 23 నాటి మసీహ్ మౌవూద్ దినోత్సహంను పురస్కరించుకొని**

కార్యసిద్ధికొరకు ఒక సంఘటిత సంఘము అవసరము. అంకిత భావము గలవా అవసరము. ఆలోచించినచో అహ్మదియ్యత్ అవలంభించిన మార్గమే సరియైనదని తెలుయును. దీనిని అవలంభించే అది ఇస్లాం కొరకు త్యాగములు చేయు ఒక సంఘమును, ఒక వ్యవస్థను స్థాపించ గలిగినది. ఈమార్గము, పద్ధతి అవలంభించు వరకు ఈ జమాఅత్ అట్టి వారి సంఖ్యను పెంచును. అప్పుడు అవిశ్వాసము ఇస్లాము బలమును వశపరుచుకున్నదని ఊహించి తమ బలమునంతయు కూడగట్టుకొని దాడిచేయును. కాని ఆసమయము దాటిపోయి ఉండును. పరిస్థితులన్నియు ఇస్లాముకు అనుగుణముగా ఉండును. రాజకీయ వ్యవస్థలో మేము జోక్యము చేసుకోము. మాకర్థమగునంత వరకు మీరు మీకార్యములు చేసుకొనుము కాని మా మార్గమును ఆటంక పరచకుమని వారితో ప్రాధేయపడుదుము. మీకు వారి పద్ధతి మంచినదని తోచినచో వారినే అనుసరించుము. మా పద్ధతి, మార్గము మంచిదని భావించినచో, మమ్ము అనుసరించుమని విన్నవించుకొందుము. వారి మార్గమునందు త్యాగము తక్కువ, కీర్తి ఎక్కువ, మా మార్గమునందు త్యాగము ఎక్కువ, కీర్తి తక్కువ. ఎవరి భాగము వారికి లభించును. సత్యము,మంచిని కోరువారు ఇస్లాము అనివార్యమని భావించుదురు. మా మార్గము నందు చేరుదురు. రాజరికము కోరువారు వారిలో చేరుదురు. కావున జగడమాడుటకు ఏమాత్రము ఆస్కారము అవసరము లేదు. ఈ రెండు వర్గాలు జాతిమేలు కొరకు తాపత్రయ పడుచున్నవి. కాని విధానములు వేరు వేరు. ఇదంతయు ఆలోచించినచో లభించు సమాధానము. ఆధ్యాత్మిక సమాధానము ఇప్పుడు చదువుము. ఈ సమాధానమే నాదృష్టి యందు సరియైనది. ప్రపంచము నందెపుడు అన్యాయము,దౌష్ట్యము ప్రబలునో అపుడు ఆధ్యాత్మిక విలువలు సన్నగిల్లును.ప్రజలు ధర్మము కంటె ప్రాపంచిక విషయాలకు ప్రాముఖ్యత నిత్తురు. అపుడు అల్లాహ్ తమ దాసుల మార్గదర్శనార్థము ఒక అవతార పురుషున్ని, సందేశహరున్ని పంపును. ఇది అల్లాహ్ పద్ధతి. కొన్ని సందర్భములలో ఈ సందేశహరులు తమవెంట షరియ్యత్ (శాషన ఆదేశాలు) తెచ్చుదురు. కొన్ని సమయాలలో గత షరియ్యత్‌ను అనుసరించుదురు. అల్లాహ్ తమ ఈ పద్ధతిని పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేక పర్యాయములు తెలిపెను.

అల్లాహ్ గొప్పవాడు, సందేహములేదు.మానవుడు అతని ముందు కీటకం కన్న అధముడు. నిస్సందేహముగా అల్లాహ్ కార్యములు వివేక పూరితము. ఏకార్యము కూడ నిర్థకమైనది, అకారణముగా చేయడు. పవిత్ర ఖురాన్ నందు అల్లాహ్ ఇట్లు నుడివెను:"వ మా కలక్న స్సమావాతి వల్ అర్జ వమా బైనహుమ లాయిబీన్' (దుకాన్-39) అనగా మేము భూమ్యాకాశమును అకారణముగా పుట్టించలేదు. వాటి సృష్టి ఉద్దేశ్యముతో కూడినది. ఆ ఉద్దేశ్యము మానవుడు అల్లాహ్ గుణములను బహిర్గతమొనర్చుట,అతని ఆదేశాను సారముగా నడుచుకుంటు పై స్థాయినందుకొనిన వారికి అల్లాహ్‌తో పరిచయము చేయించుట సృష్టి ప్రారంభము నుండి అల్లాహ్ పద్ధతి ఇలానే గలదు. వివిధ కాలము నందు అల్లాహ్ అనేక సందేశహరులను ప్రపంచమునందు పంపెను. ఒకప్పుడు అల్లాహ్ గుణములు ఆదమ్ ద్వారా ప్రత్యక్షమైతే మరోసారి నూహ్ ద్వారా. ఒకప్పుడు ఇబ్రహీం రూపమునందు, మరొకమారు మూసా, దావూద్ అలైహిస్సలాముల రూపములలో అల్లాహ్ రూపము బహిర్గతమయ్యేను. ఒకప్పుడు మసీహ్ తమలో అల్లాహ్ ప్రకాశమును చూపెను. తుదకు సంపూర్ణముగా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ గుణములను వివరముగా, సాముహికంగా,గొప్పవైభవముగా బహిర్గత మొనరించి నప్పుడు పూర్వపు ప్రవక్తలందరు సూర్యుని ముందు నక్షత్రమువలే పేర్కొనబడిరి. రసూలుల్లా సల్లల్లాహ్ అలైహి వసల్లం రాకతో శాషనములన్నియు అంతమైనవి. షరియ్యత్‌తో వచ్చు ప్రవక్తల దారి మూసివేయబడినది. పక్షపాతము, కారణము లేకుండ కాదు, హజ్రత్ ముహమ్మద్ సల్లం తెచ్చిన షరియ్యత్ అవసరములన్నియు తీర్చు విధముగా నుండెను. అల్లాహ్ వైపు నుండి వచ్చునది వచ్చేను. కాని మానవులగురించి వారు సత్పధమునే అవలంభించుదురని,సత్బోధను విస్మరించరని ఎక్కడా లేదు, పవిత్ర ఖురాన్‌లో అల్లాహ్ ఇట్లు ప్రకటించెను. "యుదబ్బిరుల్ అమ్ర్ మినస్సమాయి ఇలల్ అర్జ సుమ్మ యారుజు ఇలైహి ఫీ యౌమైన్ కాన మిక్దారుహు అల్ప సనతిన్ మిమ్మతువుద్దున్ (సజ్దాహ్-6) అనగా అల్లాహ్ తమ ఈతుది సందేశమును, తమ ఈ అంతిమ షరియ్యత్‌ను ఆకాశమునుండి భూమిపై స్థిర పరుచును. మానవుల వ్యతిరేకత దీనిని ఆటంక పరుచలేదు. ఒక సమయము తరువాత ఈ సందేశము ఆకాశమునెక్కుట ప్రారంభించును. వెయ్యి సంత్సరములలో ఇది ప్రపంచము నుండి మాయమగును. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సమయంను మూడు వందల సంవత్సరములుగా తెల్పిరి. పవిత్ర ఖురాన్'అలీఫ్ లామ్ రా" ద్వారా ఈ సమయమును రెండు వందల డెబై ఒక సంవత్సరములని నిర్ణయించును. ధర్మము ఆకాశముపైకి వెళ్ళు వెయ్యి సంవత్సరములు దీనితో కూడినచో 1271సం॥ లగును. అనగా ఇస్లాం ఆత్మ మాయమగు కాలము పవిత్ర ఖురాన్ ప్రకారం 1271సం॥ లేదా 13 వశతాబ్ది అంతము.ప్రపంచము ఎల్లప్పటికి షైతాను వశము కాకుండ, శాశ్వతముగా అల్లాహ్ ప్రభుత్వము ప్రపంచము నుండి మాయమవకుండ అల్లాహ్ పవిత్ర ఖురాన్ లో తెల్పిన విధముగా అల్లాహ్ వైపు నుండి ఒక మార్గదర్శకుడు,సందేశహరుడు తప్పక వచ్చును. అల్లాహ్ వైపు నుండి ఎవరైన తప్పక వచ్చుచుండును. ఆధము, నూహ్, ఇబ్రాహీం, మూసా,ఏసుక్రీస్తు అనుచరులు అపమార్గమవలంభించినప్పుడు వారికి మార్గదర్శనము చూపిన అల్లాహ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు మార్గదర్శనము తప్పినప్పుడు మార్గము చూపకపోవడం సాధ్యమా? సంభవమా? హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను గూర్చి వారిలో చిన్న చిన్న తప్పులేర్పడినప్పుడు వాటిని సవరించుటకు, దూరము చేయుటకు.ప్రతి శతాబ్ది అంతములో ఒక సంస్కర్త (ముజద్దిద్) నియమింపబడునని బవిష్యవాణి గలదు. సూక్ష్మ తప్పిదములు సవరించుటకు సంస్కర్తలు వచ్చుదురు గాని, ఒక పెద్ద ఉపద్రవము నుండి దూరము చేయుటకు, రూపుమాపుటకు ఎవరు రారను విషయం నమ్మశక్యమా? ఆ ఉపద్రవమును గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "ఇన్నల్లాహ యబ్ హసు లి హజిహిల్ ఉమ్మతి అలా రాసి కుల్లి మిహతి సనతిన్ మన్ యుజద్దిదు లహ దీనహ"(అబూ దావూద్ సంపుటి2 పేజి241) ప్రపంచములో అవతరించిన సందేశహరులందరు ఈ ఉపద్రవ వార్త ఇచ్చినవారే. మార్గ దర్శకుడు సంస్కర్తగాని, రాకూడదా? ముస్లిములను అంధకార, అన్యాయ ఊబినుండి, విముక్తి కలిగించుటకు, ఆకాశమునుండి త్రాడును వేయకూడదా? ప్రపంచ ప్రారంభము నుండి తమ దయానుగ్రహములను చూపిన అల్లాహ్ ముహమ్మద్ సల్లం అవతరణ, తరువాత తమ దయానుగ్రహములను పెంచెను. (అతని దయానుగ్రహములు,కారుణ్యము అంతమైనవా? అల్లాహ్ ఒకప్పుడు దయామయుడైవున్నచో ముహమ్మద్ ప్రవక్త అనుచరుల కొరకు ఇంకను అధికముగా, తమ దయానుగ్రహములను, కరుణను ప్రసాదించవలెను.) నిశ్చయముగా అతడు అట్టి వాడే. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు అపమార్గము అవలంభించినపుడు అల్లాహ్ తమ వైపునుండి సంస్కర్త, మార్గదర్శకున్ని పంపుచుండునని పవిత్ర ఖురాన్ ,హదీసులు సాక్ష్యమిచుచున్నవి. దజ్జాలు ఉపద్రవము పుట్టి, క్రైస్తవమతము వ్యాపించి ఇస్లామ్ ధర్మము క్షీణించినట్లు కనిపించుచున్నను, ముస్లిములు తమ ధర్మమును వీడి ఇతర జాతుల వ్యవహార పద్ధతులను అవలంభించు ఈప్రత్యేక కాలమందు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రూపం అవతరించి ఈ కాలమును సంస్కరించును. ఇతనిని గూర్చి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరి. "లాయబ్కా మినల్ ఇస్లామి ఇల్లా ఇస్మహూ వలా యబ్కా మినల్ ఖురాని ఇల్లా రస్మహూ" (మిష్కత్ కితాబుల్ ఇల్మ్)అనగా ఇస్లామ్ కేవలము నామ మాత్రముగానే మిగులును,ఖురాన్ లిపి మాత్రమే మిగులును. ఇస్లామ్ ఎక్కడా కానరాదు. ఖురాన్ ఎవరికి అర్థము కాదు.

ఓ సహోదరులారా! అహ్మదియ జమాఅత్ స్థాపన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహ్ అలైహి వసల్లం ,అతనికి పూర్వం అవతరించిన ప్రవక్తల భవిష్యవాణుల ప్రకారము జరిగినది. ఈ కార్యమునకు మిర్జా గులాం అహ్మద్ గారి ఎన్నిక సరియైనది కాదనినచో ఆ తప్పు అల్లాహ్‌ది. మిర్జాగారి తప్పేమి? కాని అల్లాహ్ సర్వజ్ఞుడు ఏ రహస్యము అతనిలో దాగి వుండదు. సర్వకార్యములు వివేక పూరితములని భావించినచో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాతు వస్సలాం ఎన్నికయే సరియైన ఎన్నిక అని, వీరిని అనుసరించినచో ముస్లిములు, ప్రపంచము బాగుపడునని భావించవలెయును. వీరు తెచ్చిన సందేశము క్రొత్తదేమి కాదు. ప్రపంచములో వినిపించిన, ముస్లిములు విస్మరించిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశమే, పవిత్ర ఖురాన్ తెలిపినను ప్రపంచము నిర్లక్ష్యము చేసిన సందేశము. ఆ సందేశము: సర్వసృష్టిని సృష్టించిన వాడే అల్లాహ్, అతడొక్కడే. అతడు మానవున్ని తమ అభిమానము, అభిమతము కొరకు పుట్టించెను. తమ గుణాల స్వభావ ప్రకటన కొరకు ఇతనిని చేసెను. అతడిట్లనెను:"వ ఇజ్ కాల రబ్బుక లిల్ మలా ఇకతి ఇన్ని జాయిలున్ ఫిల్ అర్జి ఖలీఫ"అనగా ఆదమ్, అతని సంతానము అల్లాహ్ ప్రతినిదులు, ఖలీఫాలు, వారు అల్లాహ్ స్వబావమును ప్రపంచమందు చాటుటకు పుట్టించబడిరి. అల్లాహ్ స్వబావము గుణముల ప్రకారము తమ జీవితములను మల్చుకొనుట సర్వ మానవుల కర్తవ్యము, తమ పనులకొరకు ఒక ప్రతినిది తమ అధికారిని, ఒకబానిస తమయజమాని వైపు చూడునట్లు మానవుడు కూడ అల్లాహ్ మార్గదర్శనము పొందుటకు అతనితో అట్టి సంబంధమేర్పరచు కొనుట అతని కర్తవ్యము. అన్ని విషయములలో అతనిపైనే ఆధారపడి, అతనికి ప్రీతి పాత్రుడగుట మానవుని కర్తవ్యము. ఈ కర్తవ్యమునే పూర్తి చేయించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రపంచమునకు వచ్చేను. ప్రపంచమును ఆకాంక్షించు వారిని ధర్మనిరతులుగా మార్చుట, ఇస్లామ్ ప్రేమను వారి హృదయాలలో నాటుట, దుష్ట శక్తులు బహిర్గతముగా, అంతర్గతముగా దాడులు చేయుచు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ఆధ్యాత్మిక సింహాసనము నుండి దింపుటకు ప్రయత్నములు చేయుచున్నారు. మరల వారిని ఆ సింహాసనముపై అధిష్టింప జేయుట అతని పని. (అహ్మదియ్యా సందేశము, పుట18-22)

# జుమా ప్రసంగము

మానవుడు ప్రాపంచికతలో మునిగిపోతున్నట్లు మనము ప్రపంచములో తరచుగా చూస్తున్నాము. ప్రాపంచిక వస్తువులను పొందుటకు ఒక ఉత్కంఠ స్థితి ఏర్పడి పరుగు పందెమును తలపించుచున్నది. దేవుణ్ని, మతమును ద్వితీయ స్థాయికి నెట్టివేసినారు. అల్లాహ్ తఆలా ఉనికినే నిరాకరించుచున్న, మతమును వృధా వస్తువుగా (నవూజుబిల్లాహ్) భావించుచున్న ప్రాపంచికుల సంఖ్య అధికమగుచున్నది.

ఈ కాలములో అల్లాహ్ తఆలా సామీప్యమును పొందుటకు. అతని ధర్మమును అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసునికి మసీహ్ మౌవూద్, మహ్దీ మౌహూద్ స్థాయిని కల్పించి పంపెను. తమ నిజమైన, వాస్తవ వ్యాకులత, సంతృప్తికి తగు ఏర్పాట్లు చేసుకొనుటకు మసీహ్ మౌవూద్ బైఅత్ చేయమని ప్రపంచానికి సూచించెను. తద్వారా అల్లాహ్ తఆలా సామీప్య మార్గములను పొందుము. తమ ప్రార్థనల వాస్తవికతను పొందుము. తమ ప్రార్థనల ఆమోద దృశ్యములను చూడుము.

ప్రపంచములో ప్రతి రోజు ఏదో ఒక గ్రామములో, పట్టణములో, దేశంలో ఇలాంటి సంఘటనలను మనము వీక్షించవచ్చును. ఈ సంఘటనలు కేవలం నూతనంగా అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారి విశ్వాసాన్ని పెంచి, వారి విశ్వాస పటిష్టతకే మూలకారణం కాకుండా పూర్వపు అహ్మదీయుల, జన్మ:తా అహ్మదీయుల విశ్వాసాన్ని పెంచి, వారి విశ్వాస పటిష్టతకు కూడ దోహదం చేస్తుంటాయి.

ఈ విధముగా స్వీయ అనుభవమును పొందిన వారు, అల్లాహ్ తఆలాతో మార్గదర్శనము పొందినవారు తమ విశ్వాసములో నిశ్చయముగా దృఢమగుచు పోవుదురు. మేము అల్లాహ్ తఆలాతో చిహ్నమును చూచి, సంతృప్తి చెంది, బైఅత్ చేసినామని కావున మా విశ్వాసమును ఎవరు బలహీనపర్చలేరు, మాకెలాంటి మరిన్ని నిదర్శనములు అవసరం లేదని నాకు చాలా మంది ఉత్తరములు వ్రాస్తుంటారు.

అహ్మదియేతరులు ఎందుకు అహ్మదియ్యా సంఘమును వ్యతిరేకించుచున్నారో నాకు అంతు చిక్కడం లేదు. ఇస్లాం సందేశమును నేడు అహ్మదియ్యా సంఘమే ప్రపంచ కోణములకు అందించుచున్నది కదా!, క్రైస్తవులను, అన్యారాధకులను అహ్మదియ్యా సంఘము ఇస్లాంలో చేర్పించినచో మీకు కలిగే బాధ ఏమిటి ? ఈ మస్జిద్ అందరి కొరకు తెరిచియున్నది. అల్లాహ్ ఆరాధన కొరకు ఒక క్రైస్తవుడు మస్జిద్‌నకు వచ్చినచో అతన్ని ఎవరు ఆపలేరు. మీరు వ్యతిరేకతను వీడి లోపలికి ప్రవేశించి చూడండి! ఇక్కడ కేవలం ప్రేమానురాగము, సోదరభావ పాఠము మాత్రమే లభించును. అహ్మదియ్యా సంఘము ప్రపంచ శ్రేయస్సును మాత్రమే ఆశించుచున్నది.

నామమాత్రముగా బైఅత్ చేసినచో ప్రయోజనము లేదు. ఇటువంటి బైఅత్‌తో భాగ్యము లభించుట కష్టమగును. తమ ఉనికిని పూర్తిగా వీడి సంపూర్ణ అనురాగము, వినమ్రతతో అతని వెంట యున్నప్పుడే భాగము లభించును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నిజమైన సంబంధము లేనందుకే తుదకు విశ్వాసమును పొందక నిజమైన ప్రేమ, వినమ్రత దాంబికులకు లభించలేదు. అందుకే బాహ్య లాఇలాహ ఇల్లల్లాహ్ వారికి పనికి రాలేదు.

**సయ్యద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 10 ఫిబ్రవరి 2017 (10 తబ్లీఘ్ 1396 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

మానవుడు ప్రాపంచికతలో మునిగిపోతున్నట్లు మనము ప్రపంచములో తరచుగా చూస్తున్నాము. ప్రాపంచిక వస్తువులను పొందుటకు ఒక ఉత్కంఠ స్థితి ఏర్పడి పరుగు పందెమును తలపించుచున్నది. దేవుణ్ని, మతమును ద్వితీయ స్థాయికి నెట్టివేసినారు. అల్లాహ్ తఆలా ఉనికినే నిరాకరించుచున్న, మతమును వృధా వస్తువుగా (నవూజుబిల్లాహ్) భావించుచున్న ప్రాపంచికుల సంఖ్య అధికమగుచున్నది. కాని ఇటువంటి కాలములో కూడా అల్లాహ్ తఆలా అన్వేషణలో యున్నవారు కూడ యున్నారు. అల్లాహ్ తఆలా వైపు తీసుకెళ్లే మత అన్వేషణలో యున్నారు. వారు అల్లాహ్ తఆలాతో సంబంధమును ఏర్పరచుకొనుటకు ప్రయత్నించుచున్నారు. వారు నిజమైన మతమును, ధర్మమును గుర్తించదలచిరి. నిజమైన మతమును అన్వేషించి అందులో ప్రవేశించదలచిరి. ఇందుకు ప్రార్థనలు చేస్తారు. ఆందోళన చెందుతారు. నిజమైన చిత్తశుద్ధితో సత్పురుషులు ప్రయత్నించినప్పుడు అల్లాహ్ తఆలా కూడా వారికి సన్మార్గం చూపుతాడు. వారికి సత్పథము చూపుతాడు. వివిధ మార్గములచే వారికి సంతృప్తి, నిజమైన ధర్మమును అర్థము చేసుకొను మార్గమును చూపును. వారి విశ్వాసము, నమ్మకమును పెంచును.

ఈ కాలములో అల్లాహ్ తఆలా సామీప్యమును పొందుటకు. అతని ధర్మమును అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసునికి మసీహ్ మౌవూద్, మహ్దీ మౌహూద్ స్థాయిని కల్పించి పంపెను. తమ నిజమైన, వాస్తవ వ్యాకులత, సంతృప్తికి తగు ఏర్పాట్లు చేసుకొనుటకు మసీహ్ మౌవూద్ బైఅత్ చేయమని ప్రపంచానికి సూచించెను. తద్వారా అల్లాహ్ తఆలా సామీప్య మార్గములను పొందుము. తమ ప్రార్థనల వాస్తవికతను పొందుము. తమ ప్రార్థనల ఆమోద దృశ్యములను చూడుము. నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ తాలా అనేక మార్గాల ద్వారా ఆందోళన చెందు వారికి సన్మార్గం చూపును. వారి విశ్వాసమును పెంచును.

జమాఅత్ అహ్మదియ్యా నాటి చరిత్రలో, నేటి చరిత్రలో కూడా

ఇలాంటి సంఘటణలను ఎన్నో గలవు. ప్రపంచములో ప్రతి రోజు ఏదో ఒక గ్రామములో, పట్టణములో, దేశంలో ఇలాంటి సంఘటణలను మనము వీక్షించవచ్చును. ఈ సంఘటణలు కేవలం నూతనంగా అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారి విశ్వాసాన్ని పెంచి, వారి విశ్వాస పటిష్టతకే మూలకారణం కాకుండా పూర్వపు అహ్మదీయుల, జన్మ:తా అహ్మదీయుల విశ్వాసాన్ని పెంచి, వారి విశ్వాస పటిష్టతకు కూడ దోహదం చేస్తుంటాయి. అల్లాహ్ తఆలా తన దయ కరుణతో ప్రజలకు ఎలా మార్గదర్శనము చేయునో ఇప్పడు నేను కొన్ని సంఘటనలను ప్రస్తావించెదను.

గేంబియా అమీర్ గారు ఒక సంఘటనను ఇట్లు ప్రస్తావించారు. నయామీనా ఈస్ట్ జిల్లాలోని ఒక గ్రామ మహిళ సిస్టర్ కానీ ఫాటీ వయసు 65 సం॥లు గత పది సం॥ల నుండి కాలు నొప్పితో బాధపడుచుండిరి. ఎక్కడ కూడ వారికి సరియైన చికిత్స లభించలేదు. ఈ బాధ వలన నడవడం కూడ వారికి ఇబ్బందిగా మారెను. చికిత్స కొరకు తమ గ్రామము నుండి దూరములో బన్‌సంగ్ అను ప్రాంతమునకు చేరుకొనిరి. అక్కడ అనుకోకుండా ఎమ్.టి.ఏ. ద్వారా వారికి నా ఖుత్బా వినే అవకాశము లభించినది. వారు తిరిగి తమ గ్రామానికి చేరుకున్నప్పడు నీవు టీ.వి.లో చూసిన వ్యక్తినే అనుసరించుమని, అతడు నిజమైన, మోక్షపు దారి నీకు చూపుచున్నాడని వారికి స్వప్నములో తెలుపబడెను. కనుక ఈ స్వప్నము తరువాత వారు బైఅత్ చేసిరి. బైఅత్ చేయగానే వారి కాలు నొప్పి తగ్గడం మొదలైనది. తద్వారా వారి విశ్వాసము పెరిగినది. ఇప్పడు వారు గ్రామమంతా ప్రచారము చేయుచు అహ్మదియ్య సంఘములో చేరినందుకు వారి బాధ ఎలా దూరమైనదో ప్రజలకు తెలుపుచున్నారు.

అల్లాహ్ తాలా కూడ ఎవరేని సత్కర్మలను కాపాడ దలచినచో లేదా ఎవరి సత్కార్యమునైనా మెచ్చినచో చిత్ర విచిత్ర మార్గాల ద్వారా వారికి సన్మార్గాంను చూపుతాడు. ఒక ప్రాపంచిక వ్యక్తి ఆ మహిళను గూర్చి ఈమే ఒక నిరక్ష్యరాసి, మూర్ఖపు మహిళ, ఆమే హృదయంలో ఏదో భ్రమ కల్గి యుండవచ్చును అని ప్రకటించ వచ్చును. కాని అల్లాహ్ తాలా ఒకరికి విశ్వాసపు సంపదను అనుగ్రహించి వారిని పటిష్ట పరుచదలు చుకున్నప్పడు ఇలాంటి ప్రాపంచీకులను మూర్ఖులుగా భావించును.

అదే విధముగా పశ్చిమ ఆఫ్రికాకు చెందిన ఫ్రాన్సిస్ మాట్లాడే బ్రుకీనా ఫాసు అనే ఒక దేశంలో కూడ ఇలాంటి సంఘటణ ఒకటి చోటు చేసుకున్నది. ఈ దేశం ఎడారికి సమీపంలో గలదు, అందువలన కొంత ఎడారి ప్రాంతము కూడ ఈ దేశంలో గలదు. ఇంత సుదూర ప్రాంతములో గల ఒక వ్యక్తికి, కేవలం సుదూర ప్రాంతమే కాదు, ఆ దేశంలోనే అతి చిన్న ఒక పల్లేటూరుకు చెందిన వ్యక్తికి అల్లాహ్‌తాలా ఏ విధముగా సన్మార్గం చూపెనో ఒక్కసారి చూడండి. ఈ సంఘటణను తెల్పుచు అక్కడి ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఈ విధముగా వ్రాసిరి: లీవా రీజన్‌కు చెందిన ఒక జమాఅత్‌కు చెందిన ఒక మిత్రుడు సొదు గారు జర్మని వార్షిక బహిరంగ సభ తరువాత బైఅత్ చేసిరి. వారు క్రమం తప్పకుండా జమాఅత్ అహ్మదియ్య ప్రసారం చేయు రేడియో కార్యక్రమాలను వినేవారు. ఒకవేళ ఏదేని జమాఅత్ ప్రచారం కోసం వారి గ్రామమునకు వచ్చినచో ఆ గ్రామ పెద్దగా వారికి సకల మర్యాదలు చేసేవారు. అంతేగాకా ప్రచార కార్యక్రమాలను కూడ ఏర్పాటు చేసేవారు. అప్పటికి వీరు ఇంకా అహ్మదియ్యత్‌ను స్వీకరించ లేకుండిరి. అయినా కూడా అహ్మదీయుల పట్ల అభిమానంను కల్గియుండేవారు. వారు తమను గూర్చి ఈ విధముగా తెల్పుకొనిరి, కొంత కాలం తరువాత మౌల్వీలకు ఈ విషయం తెలియగానే వారు నా వద్దకు వచ్చి, నీవు అహ్మదీయుల రేడియోను వినకూడదు, వారితో ఎలాంటి అనుబందమును కల్గి యుండకూడదు, ఎందుకనగా వారు ఇస్లాంను నాశనం చేస్తున్నారని నాకు నచ్చజెప్ప సాగిరి. మౌల్వీల మాటల వలన నేను అహ్మదీయులతో కలవడం, వారితో మాట్లాడం, వారి రేడియోను వినడం వదిలి వేసాను. కొంత కాలం తరువాత ఒక ప్రయాణం నుండి తిరిగి వస్తూ నమాజ్ చేయాలనే సంకల్పముతో ఒక మస్జిద్ వద్ద నిలిచిపోయాను. అది చిన్న పల్లెటూరు అయినా కూడ అక్కడ ఒక మస్జిద్ గలదు. నమాజ్ ప్రారంభమైనందున నేను త్వర త్వరగా వజూ చేసుకోవడం ప్రారంభించాను. ఇంతలోనే మరోక వ్యక్తి మస్జిద్‌లోకి ప్రవేశించి ఇది అహ్మదీయుల ఈ పల్లెటూరు అహ్మదీయులది. ఈ మస్జిద్ కూడ అహ్మదీయులదే అని తెలుపసాగెను. అతని మాటలు వినడంతోనే నేను ఎక్కడ చిక్కిపోయాను దేవుడా? అని ఆలోచించసాగితిని. ( వాస్తవానికి వీరు చాలా కాలం నుండి అహ్మదీయులతో దూరంగా ఉంటున్నారు. ) ఆ తరువాత నేను వారి నమాజ్ ముగిసినచో నేను నా నమాజ్‌ను వేరుగా ప్రారంభించెదననే ఉద్దేశంతో నెమ్మది నెమ్మదిగా వజూ చేసుకోసాగాను. మొత్తానికి వారు అక్కడ నమాజ్ చేసుకున్నారు. అల్లాహ్ తాలాకు వారి ఏదో ఒక సత్కార్యము ఇష్టము వచ్చినందుకే వారిని మన మస్జిద్‌లో నమాజ్ సల్పుటకు తప్పని పరిస్థితులు కల్పించాడు. మరల వారు ఇట్లు తెల్పిరి: మొత్తానికి నేను ఆ రోజు రాత్రి స్వప్నంలో చూసాను. ఒక పెద్ద సమూహం. ఆ సమూహంలో ఉన్న వారందరిని నేను ప్రక్కకు నెట్టుకొనుచూ ముందుకు వెళ్ళుచున్నాను. కొంత దూరంలో ఒక వ్యక్తి నిలబడి యున్నాడు. వేల సంఖ్యలో ప్రజలు వారి చుట్టూ గుమికూడి ఉన్నారు. ఆ వ్యక్తిని చూపుతూ వీరే ఆ ప్రజలకు ఈ వ్యక్తి మాటలనే మీరు ఆలకించాలి. కాని మౌల్వీలు మిమ్ములను తప్పద్రోవ పట్టిస్తున్నారని సమాధానం ఇవ్వసాగిరి. ఇంతలోనే మేలుకువ వచ్చినది. ఆ స్వప్నం నాపై ఎంత ప్రభావాన్ని చూపినదనగా నేను వెంటనే అహ్మదీయులతో సంప్రదింపులను కొనసాగించడం ప్రారంభించాను. మరల కొన్ని రోజుల తరువాత మిషన్ హౌజ్ కు ఫోన్ చేసి నేను బైఅత్ చేయాలని నిర్ణయించుకున్నట్లు కూడ తెల్పిరి. అందుకు సమాధానంగా మరబ్బి గారు ఫలాన రోజున మిషన్ హౌజ్‌కు రండని ఆహ్వానించిరి. వారు మరల ఇట్లు తెల్పిరి: నేను నిర్ణయిత రోజున మిషన్ చేరుకున్న సమయంలో అక్కడ కొందరు టీ.విలో ఏదో కార్యక్రమమును చూస్తున్నారు. నేను కూడ కొంచం ముందుకు వెళ్ళి టీ.వి వద్దకు చేరుకున్నాను. టీ.విలోని దృశ్యాన్ని చూడగానే నేను ఆశ్చర్యపోయాను. టీ.విలో వచ్చే దృశ్యమునే నేను స్వప్నంలో చూసాను. నేను మురబ్బి గారిని ప్రశ్నించగా జల్సా సాలాన ముగింపు కార్యక్రమములో మా ఖలీఫా గారు సభికులనుద్దేశించి ప్రసంగిస్తున్నారని సమాధానం ఇచ్చిరి. దేవుని సాక్షిగా చెబుతున్నా నేను ఈ దృశ్యమును , ఈ వ్యక్తినే స్వప్నంలో చూసాను. కావున మీరు వెంటనే వెంటనే నా బైఅత్ తీసుకోండి అని నేను మురబ్బి గారితో వేడుకొన్నాను, ఈ విధముగా అల్లాహ్ తాలా కృపవలన వారు తమ కుటుంబ సభ్యులతో పాటూ అహ్మదియ్యత్‌లో చేరినారు. అంతేగాకా వారి గ్రామములోని ఇతరులకు కూడ వారు ప్రచారం చేయుచున్నారు.

ఈ విధముగా స్వీయ అనుభవమును పొందిన వారు, అల్లాహ్ తఆలాతో మార్గదర్శనము పొందినవారు తమ విశ్వాసములో నిశ్చయముగా దృఢమగుచు పోవుదురు. మేము అల్లాహ్ తఆలాతో చిహ్నామును చూచి, సంతృప్తి చెంది, బైఅత్ చేసినామని కావున మా విశ్వాసమును ఎవరు బలహీనపర్చలేరు, మాకెలాంటి మరిన్ని నిదర్శనములు అవసరం లేదని నాకు చాలా మంది ఉత్తరములు వ్రాస్తుంటారు. కొందరు వ్యతిరేకతలో ఎంతగా

**దైవ శిక్ష నుండి మోక్షము పొందు, క్షమాపణ, మంచి ముగింపు, దైవ వాగ్దానము పూర్తి అగుటకు, ప్రళయ దినమున అవమానము నుండి తప్పించుకొనుటకు దుఆ**

హ్రజత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లనిరి. ఈ దుఆలు అవతరించినప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రోధించుచు నమాజ్ ప్రారంభించిరి. వారికి నమాజ్ సమాచారమందించుటకు హ్రజత్ బిలాల్ (రజి.) వచ్చినప్పుడు రోధనకు కారణము అడిగిరి. అప్పుడు వారిట్లు తెలిపిరి. రాత్రి ఈ సూక్తులు నాపై అవతరించినవి. ఈ సూక్తులను చదివి వీటి గూర్చి ఆలోచించనివాడు ఎంతో దౌర్భాగ్యుడు. రోజు రాత్రి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తులను పఠించేవారని కథనముల ద్వారా తెలియుచున్నది. ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని చివరి సూక్తులను రాత్రి చదివిన వ్యక్తికి రాత్రంతా నమాజ్ చదివినంత పుణ్యము లభించును. (తఫ్సీరె ఖుర్తబీ సంపుటి 4 పుట 310)

رَبَّنَا مَا خَلَقْتَ هٰذَا بَاطِلًا سُبْحَانَكَ فَقِنَا عَذَابَ النَّارِ

(ఆలె ఇమ్రాన్:192) అనగా ఓ మా పోషకుడా! నీవు దీనిని (విశ్వాసమును) ఉద్దేశ రహితముగా పుట్టించలేదు. పవిత్రుడవు నీవు. కనుక నరకాగ్ని శిక్ష నుండి మమ్ము రక్షింపుము. (అని ప్రార్థింతురు.)

**దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్**

ముందుకు వెళతారంటే వివేకవంతమైన ఏ విషయమును వినుటకు సిద్ధముగా యుండరు. కాని అధిక గర్వము లేనివారు కూడ కొందరున్నారు. వారిలో కొంత మేరకు మానవత్వము గలదు. అటువంటి వారికి అల్లాహ్ తఆలా మార్గదర్శనము కూడ చేయును. ఈ మార్గదర్శనము నుండి ప్రయోజనము పొందినచో అల్లాహ్ తఆలా శుభములకు వారసులైతారు. ఇలాంటిదే ఒక సంఘటన సీరియాకు చెందిన ఒక వ్యక్తి అహ్మద్ గారిది కూడ గలదు. గతములో వారు వ్యతిరేకతలో చాలా ముందుండిరి. కాని తరువాత వాస్తవమును పొందుటకు అల్లాహ్ తాలాను వేడుకోవాలనే ఆలోచన వారికి కలిగెను. అల్లాహ్ తాలా వారికి ముందుగా ఆలోచనలు కల్పించడం వలన వారు ఆ తరువాత మార్గదర్శనం కూడ పొందినారు.

సీరియాకు చెందిన ఒక మిత్రుడు అహ్మద్ గారిట్లు తెలిపిరి: అహ్మదీయులతో నాకు సంప్రదింపులు యుండెను. వారితో కలిసి తిరిగేవాడిని. బయట కలుసుకునే వారము లేదా మా ఇంటికి కూడ వచ్చి పోయేవారు. నేను చాలా విషయములను నమ్మేవాడిని. కాని మసీహ్ మరణము గురించి సంతృప్తి కలుగలేదు. ఎందుకనగా ఆకాశము నుండి మసీహ్ అవతరింతురని నేను నిరీక్షించేవాడిని, వారి సైన్యములో నేను చేరి బైతుల్ ముఖద్దస్‌ను విడిపించెదనని ఎంతో కాలము నుండి కోరుకునేవాడిని. మసీహ్ మరణము గురించి వినగా నేను ఊహించుకున్న ధర్మ యుద్ధ స్వప్నము ఒక్కసారిగా పటాపంచలైపోయెను. మసీహ్ ఆకాశము నుండి అవతరించనిచో నేను ధర్మ యుద్ధము ఎలా చేయుదును ? ఒక రోజు నా ఇంట్లో కొందరు అహ్మదీ సభ్యులు కూర్చొని యుండిరి. వారిలో ముతజల్ ఖజఖ్ గారు కూడ యుండిరి. ఇంతలోనే మసీహ్ మరణము గురించి సంభాషణ మొదలైనది. నేటి తరువాత మసీహ్ మరణ అంశములో అల్లాహ్ కొరకు నాతో మాట్లాడకూడదని నేను వారిని నివారించితిని. బదులుగా నేను కూడ ఒక విన్నపము చేయదలచితినని ఖజఖ్ గారనిరి. అదేమనగా ఈ విషయములో మార్గదర్శనము కొరకు మీరు అల్లాహ్ తఆలాతో దుఆ చేయగలరు. నాకు వారి విషయము చాలా నచ్చినదని (అహ్మద్) తెలిపిరి. ఆ రోజు సాయంత్రము నుండే సాష్టాంగములలో నేను రోధించుచు దుఆ చేయడం ప్రారంభించితిని. రాత్రి నిద్రకు ఉపక్రమించగా స్వప్నములో ఇట్లు చూచితిని. నేను ఒక ఎత్తైన ప్రాంతము వైపు పయణించుచున్నాను. మార్గములో హెచ్చుతగ్గులు గల కొంత భూమి యున్నది. దానిపై నేను కాలు మోపగానే నన్ను ఇదొక లోతైన గుహలోకి నెట్టువేయుచున్నదని ఊహించితిని. ఈ క్లిష్టమైన పరిస్థితిలో ఒక వ్యక్తి నా భుజము తట్టి నన్ను పట్టుకొని ఇట్లనెను. అబూహసన్ అక్కడికి నీవు వెళ్లనే వెళ్లకూడదు. ఈసా అలైహిస్సలాం మృతి చెందినారని విశ్వసించుము. ఇప్పుడిక తమ మార్గములో పయనించుమని అనిరి. నేను నిద్ర లేవగానే నా అహ్మదీ సోదరునికి ఫోన్ చేసి ముతజిల్ ఖజఖ్ గారి వద్దకు వెళ్లాలని చెప్పితిని. మేమిద్దరము ముతజిల్ గారింటికి చేరుకొని ఇంట్లోకి ప్రవేశించుచుండగా గోడకు వ్రేలాడదీసిన చిత్రమును నేను చూచి, ఆశ్చర్యముగా నిలిచిపోతిని. ఇది ఎవరి చిత్రమని అడిగితిని. ఇది హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం చిత్రపటమని వారు నాకు తెలిపిరి. ఇది వినగానే నేనిప్పుడే బైఅత్ చేయదలచితినని చెప్పితిని. ఎందుకనగా ప్రాణాలు మ్రింగే మట్టి బొంద నుండి నన్ను రక్షించి, ఈసా అలైహిస్సలాం మృతి చెందారని చెప్పిన వ్యక్తి వీరే.

నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ తాలా అనేక విధానాల ద్వారా ధర్మమును అవగాహన చేసుకోవడం మరియు సత్యమును పొందు మార్గములను తెరుస్తుంటాడు. కొన్ని సందర్భాలలో స్వప్నంల ద్వారా మరి కొన్ని సందర్భాలలో ప్రచారం ద్వారా, కొందరికి జమాఅత్ అహ్మదియ్య లిటరేచర్ మరియు పుస్తకాల ద్వారా ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను గూర్చిన అవగాహన కలగడం ద్వారా, కొందరు అహ్మదీయుల సులక్షణాలను చూసి ప్రభావితం చెంది అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం ను స్వీకరించు భాగ్యమును పొందుతుంటారు. నేడు ఎమ్.టి.ఏ. ద్వారా కూడ నిజమైన ఇస్లాంను తెలుసుకొని అహ్మదియ్యత్‌లో చేరేవారు కూడ చాలా మంది యున్నారు.

బేనిన్ జమాఅత్ మబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. అన్యారాధకులైన ఒక ప్రాంత నాయకునికి సందేశము అందించబడెను. తద్వారా వారు అహ్మదీయులై నిజమైన ఇస్లాంను పాటించసాగిరి. ఏ హృదయం అన్యారాధనకు ఉన్నత స్థానంగా నిలిచినదో ఆ హృదయమే ఏకేశ్వరుని ఎదుట మోకరిల్ల సాగెను. అంతేగాకా ఆ ప్రాంత వాసులకు స్వచ్ఛమైన ఇస్లాంను గూర్చి అవగాహన కల్పించుటలో నిమగ్నమైనది. వారి ప్రాంతములో ఒక మస్జిద్ ప్రారంభించబడెను. ఈ సందర్భముగా వారు తెల్పిన కొన్ని విషయములను వారి మాటలలోనే వివరించెదను.

అహ్మదియేతరులు ఎందుకు అహ్మదియ్య సంఘమును వ్యతిరేకించుచున్నారో నాకు అంతు చిక్కడం లేదు. ఇస్లాం సందేశమును నేడు అహ్మదియ్య సంఘమే ప్రపంచ కోణములకు అందించుచున్నది కదా! ఒక సంవత్సరం క్రితం నేను అన్యారాధకునిగా యుంటిని. అన్యారాధకులకు రాజుగా యుంటిని. అహ్మదియ్య సంఘ ముబల్లిఘ్ నా ఆలోచనను మార్చి వేసి, ఇస్లాం నిజమైన ముఖమును నాకు పరిచెయం చేసెను. తద్వారా నేను ఇస్లాంలో చేరాను. క్రైస్తవులను, అన్యారాధకులను అహ్మదియ్య సంఘము ఇస్లాంలో చేర్పించినచో మీకు కలిగే బాధ ఏమిటి ? ఈ మస్జిద్ అందరి కొరకు తెరిచియున్నది. అల్లాహ్ ఆరాధన కొరకు ఒక క్రైస్తవుడు మస్జిద్‌నకు వచ్చినచో అతన్ని ఎవరు ఆపలేరు. మీరు వ్యతిరేకతను వీడి లోపలికి ప్రవేశించి చూడండి! ఇక్కడ కేవలం ప్రేమానురాగము, సోదరభావ పాఠము మాత్రమే లభించును. అహ్మదియ్య సంఘము ప్రపంచ శ్రేయస్సును మాత్రమే ఆశించుచున్నది. ఇంకను వారిట్లనిరి. ఇక్కడ మస్జిద్ ప్రక్కనే ఒక గృహము నిర్మించుకొని అహ్మదియ్య సంఘమే నిజమైన ఇస్లాం అని ప్రతి సందర్శకునికి చెప్పాలని కోరుకుంటున్నాను.

ఈ నాయకులు, పండితులు ఒక వైపు ఇస్లాం పేరున అశాంతి, పీడనమును సృష్టించుచున్నారు. గర్వముతో విర్రవీగుచున్నారు. తమ స్వంత అహంకారముల వలన ముస్లిములతో ముస్లిములనే హతమార్చుచు చున్నారు. రెండవ వైపు ఒక అన్యారాధకుని ఏదో ఒక సత్కార్యము అల్లాహ్ తఆలాకు నచ్చినందున అతన్ని కరుణించుచున్నాడు, మరియు ఇస్లాం బోధనను ఆచరించుచున్నారని ప్రకటించుచున్న వారికి నిజమైన ఇస్లాం తెలుపుటకు, అశాంతి, పీడనము నుండి దూరముండు బోధన అందించుటకు నిలుపుచున్నాడు. ఇది అల్లాహ్ తఆలా కార్యము. మానవుడు నిరాడంబరుడు అయినచో అల్లాహ్ తఆలా అతన్ని కరుణించును. కాని గర్వితుడైనచో ఎన్ని నమాజులు చేయువాడైనా, దుఆలు చేయువాడైనా, తనను తాను పుణ్యుడని భావించినా, హజ్ యాత్ర చేసినా అల్లాహ్ తఆలా

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387 9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యానీ, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



నుండి వారికి మార్గదర్శనము లభించదు.

ప్రజలు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరి ఇస్లాం నిజమైన బోధన రుచిని చూచినప్పుడు వారి పరిస్థితులలో ఏర్పడే మార్పు గురించి ఒక సంఘటన గలదు. అల్లాహ్ తాలా వారికి ఏ విధముగా మార్గదర్శనం చేస్తాడో, ఫలితముగా వారు త్యాగాలలో ఏ స్థాయికి చేరుకుందురో ఈ విషయాలను గూర్చి తెల్పుచు మన ఒక ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. కేమరూన్ పర్యటనలో యున్నప్పుడు ఒక విశ్రాంత సైనికుడు బైఅత్ చేసి అహ్మదియ్య సంఘములో చేరిరి. ఈ సైనికుడు బీమోన్ తెగకు చెందినవారు. అక్కడి రాజు గత సంవత్సరం వార్షిక సభ యు.కె.లో కూడ పాల్గొన్నారు. ఈ సారి కేమరూన్ పర్యటించినప్పుడు వారితో మరల భేటి అయ్యే అవకాశము లభించినది. నేను మస్జిద్ కొరకు ఒక ప్లాట్ సమర్పించదలచానని వారనిరి. ఆ ప్లాట్‌ను చూడడానికి నేను, సదర్ జమాఅత్ వెళ్లగా వారక్కడ ముందుగానే పునాది వేసినట్లు మాకు కనిపించినది. అనగా అక్కడ ఇంతకు ముందు నుండే నిర్మాణము జరుగుచున్నది. వారిట్లనిరి. మరణించిన నా తండ్రి గారు నా స్వప్నములోకి వచ్చి ఇట్లనిరి. ఇక్కడ నీవు నీ గృహము నిర్మించకుండా ఇక్కడ మస్జిద్ నిర్మించుము. కనుక ఇక్కడ జమాఅత్ మస్జిద్ నిర్మించుటకు ఈ ప్లాట్, ఈ బిల్డింగ్‌ను జమాఅత్‌నకు అంకితం చేయాలని నేను నిర్ణయించుకొన్నాను. ఇది చాలా పెద్ద ప్లాటే. సుమారు వెయ్యి చ॥ మీ॥ స్థలము. వారు ప్లాట్ దస్తావేజులు కూడ జమాఅత్ పేర మార్పించారు. ఇన్ షా అల్లాహ్ ఇక్కడ మస్జిద్ నిర్మించబడును.

మరొక సంఘటన తెలుపుతాను. ఇస్లాం పట్ల పౌరుషం గల, సుదూర ప్రాంతములో నివసించే ఒకరు దుఆ చేసినందున అల్లాహ్ తఆలా వారి దుఆను స్వీకరించెను. ఇస్లాం నిజమైన బోధనను జారీ చేయుటకు ఒక అహ్మది ముబల్లిఘ్‌ను పంపెను. ఆయురీ కోస్ట్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఆయురికోస్ట్ అంబగ్రూ రీజన్‌లోని ఒక దూరమైన గ్రామము యావ్‌కోరో నుండి సయీద్ గారిట్లు తెలిపిరి. వారి తాత (తండ్రి తరపున) ద్వారా వారి గ్రామమునకు ఇస్లాం వచ్చెను. కాని కాల క్రమేణ ప్రజలు ఇస్లాం నుండి దూరమైపోయారు. తుదకు ఇస్లాం నామమాత్రముగా మిగిలిపోయినది. సయీద్ గారిట్లనిరి. ప్రజలు ఇస్లాం బోధనలను పాటించేటట్లు ఏర్పాట్లు చేయగలవని నేను తరచు అల్లాహ్ తఆలాతో దుఆ చేసేవాడిని. పవిత్ర రమాజాన్ 2016 ఆరంభములో ఈ దుఆ చేయుచుండగా నేను కన్నీరు పెట్టుకున్నాను. చాలా బాధతో నేను దుఆ చేశాను. రెండు మూడు రోజుల అనంతరం అహ్మదియ్య సంఘ ముబల్లిఘ్ మా గ్రామానికి వచ్చి జమాఅత్ పరిచయం చేశారు. ఒక సుదూర గ్రామములో అల్లాహ్ తఆలా వైపు ఆహ్వానించు వ్యక్తి ఇస్లాం పునరుజ్జీవము కొరకు రావడం నాకు విశ్వాసపూరితమైన విషయమయ్యెను. జమాఅత్ ముబల్లఘ్ గారి ఈ పర్యటనలో గ్రామములోని 55 మంది బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరారు. ఈ విధముగా అహ్మదియ్య జమాఅత్ వలన నేడు మేము నిజమైన ఇస్లాంను ఆచరించుచున్నాము.

మీరు కొంత ఆలోచించగలరు. ఒక వైపు అభివృద్ధి చెందిన దేశములలో నివసించేవారు ధర్మమును మరచిపోయి ప్రాపంచిక విషయముల కొరకు ఆందోళన చెందుచున్నారు. మరో వైపు ఆఫ్రికా ప్రాంతములోని ఒక సుదూర గ్రామములో నివసించే వ్యక్తి అతని గ్రామము వరకు బహుశా పక్కా దారి కూడ లేదు కావచ్చును, ప్రాపంచిక సౌకర్యములను చూడని వ్యక్తి హృదయములో బాధ గలదు. ఇక్కడ ఇస్లాం బోధన కనుమరుగవుచున్నది, మమ్ములను మరల ఇస్లాం నిజమైన బోధనపై నడిపించేవారినెవరినైనా పంపమని అల్లాహ్ తఆలాతో దుఆ చేయుచున్నాడు. అల్లాహ్ తఆలా నిర్ణయము మేరకు ముహమ్మదీయ మసీహ్ దాసుడు ఆ ప్రాంతానికి చేరుకొని వారికి ఇస్లాం గురించి తెలుపుతాడు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించి, వారి ద్వారా ఇస్లాం వాస్తవికతను గుర్తించిన వారు మాత్రమే నేడు ప్రపంచానికి నిజమైన ఇస్లాంను నేర్పించగలడు.

ఒక బాధతో ఇస్లాం నిజమైన బోధనను ప్రంచములో వ్యాపింపజేయుట, ప్రతి ఒక్కరి వరకు అందించుటకు మనలోని ప్రతి ఒక్కరు కర్తవ్యముగా దుఆలు కూడ చేయవలెను, ప్రయత్నము కూడ చేయవలెను. ఇస్లాం పేరున పని చేయుచున్నామని చెప్పకోవడానికి చాలా సంస్థలు, శాఖలు, వర్గములున్నవి. తబ్లీఘీ జమాఅత్ కూడ గలదు. కాని దాదాపు ప్రతి ఒక్కరు తమ స్వార్థములో మునగియున్నారు. వ్యతిరేకతలో ఒకరు మరొకరిని అవిశ్వాసులని ప్రకటించుటకు సిద్ధముగా యుంటారు. వీరెలా ఇస్లాం సేవ చేయగలరు. ఇస్లాం సందేశమును అందిచుట నేడు ముహమ్మదీయ మసీహ్ దాసుల కర్తవ్యమే. మన పనిని అల్లాహ్ తఆలాయే సులభం చేయుచున్నాడు. ఒకరికి స్వప్నము ద్వారా, మరొకరకి మరో విధముగా మార్గదర్శనము చేయుచున్నాడు. బైఅత్ హక్కు చెల్లించాలంటే మనము హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సహాయకులగుటకు ప్రయత్నించవలెను.

బైఅత్ తరువాత మనము ఎలా యుండవలెనో, ఎలా సిద్ధము కావలెనో తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

నామమాత్రముగా బైఅత్ చేసినచో ప్రయోజనము లేదు. ఇటువంటి బైఅత్‌తో భాగ్యము లభించుట కష్టమగును. తమ ఉనికిని పూర్తిగా వీడి సంపూర్ణ అనురాగము, వినమ్రతతో అతని వెంట యున్నప్పడే భాగము లభించును. ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నిజమైన సంబంధము లేనందుకే తుదకు విశ్వాసమును పొందక నిజమైన ప్రేమ, వినమ్రత దాంబికులకు లభించలేదు. అందుకే బాహ్య లాఇలాహ ఇల్లల్లాహ్ వారికి పనికి రాలేదు. ఆయా సంప్రదింపులను పెంచుకొనుట చాలా అవసరం. సాధ్యమైనంత వరకు పద్ధతులలో, విశ్వాసములలో గురువు వలె మారుటకు ప్రయత్నించుము. ఎవరిని నమ్మినారో అతని వలె అగుటకు

## హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

ప్రయత్నించుము. జీవితమును నమ్ముకోలేము. సత్వరమే సన్మార్గము, ప్రార్థన వైపు దృష్టి మరల్చవలెను. నేనెలా జీవితమును గడుపుచున్నానోనని ఉదయం నుండి రాత్రి వరకు ఆత్మ పరిశీలన చేసుకోవలెను.

( మల్ఫూజాత్ సంపుటి1, పుట 5, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

క్రొత్తగా చేరువారిని కూడ అల్లాహ్ విశ్వాసము, నమ్మకములో పెంచుగాక. విశ్వాసము, ఆచరణ వరంగా వారు ప్రగతి చెందువారగుదురుగాక. వారి హృదయములలో విశ్వాస ఏ మెరుపును అల్లాహ్ తఆలా కలిగించాడో అది అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాంలో చేరిన తరువాత మరింత ప్రకాశించుగాక. వారిని షైతాన్ ఎన్నడు మోసము చేయకూడదు, వారికి అల్లాహ్ తఆలా ఎల్లప్పుడు స్థిరత్వము ప్రసాదించుగాక. పాత, జన్మత: అహ్మదీయులమైన మనలను కూడ అల్లాహ్ తఆలా తమ విశ్వాసమును పెంచుకొను, దానిని మెరుగుపరచుకొను అనుగ్రహము కలిగించుగాక. అల్లాహ్ తఆలాతో సంబంధములో మనలను పెంచుగాక. క్రొత్తగా వచ్చువారికి అపోహ కలిగేలా మనలోని ఎవరు కూడ కారకులు కాకూడదు. ప్రపంచమునకు మనము సదా సత్పథము చూపువారమగుదుము గాక. మనము పాత అహ్మదీయులమని ఆనందపడకుండా బైఅత్ ఉద్దేశమును పూర్తి చేయువారము కావలెను. ప్రాపంచిక సామాగ్రి మన లక్ష్యము కాకుండా అల్లాహ్ తఆలా ప్రీతి లక్ష్యము కావలెను. త్వర త్వరగా నిజమైన ఇస్లాం ప్రపంచములో వ్యాపించేటట్లు మనము చూడవలెను. ప్రాపంచికముగా దేనిని మీరు నష్టముగా భావించుచున్నారో వాస్తవానికి అదే మీకు, ప్రపంచమునకు నిజమైన మోక్ష మార్గమని చెప్పగలము.

☆☆☆☆☆

## ఇతరుల దృష్టిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం

(ఇస్లాం స్థాపకులు ముహమ్మద్ సల్లం దౌర్జన్యము, హింసకు పాల్పడినారను ఆరోపణను ఖండించుచు స్త్రీ రచయిత ప్రొ॥ డా॥ వగేల్రీ ఇట్లు వ్రాసిరి.)

"ఈ ఆరోపణ పచ్చి అసత్యమని పవిత్ర ఖుర్ఆన్ బోధన, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము సాక్ష్యమిచ్చుచున్నది. వారు యుద్ధము చేశారు. కాని ఇది ఎటువంటి యుద్ధమనగా ఇందులో ఒకరు సంపూర్ణ సహనశీలురు కాగా మరొకరు గర్వమునకు దర్పణం. లేదా ఇందులో ఒక వ్యక్తి యుద్ధమును ఆశించకున్నను శత్రువులు బలవంతముగా తమ శక్తి సామర్థ్యముల మాటున వారిని అంతమొందించుటకు కంకణం కంటుకున్నందున యుద్ధము చేయవలసివచ్చెను....ఇస్లాం సందేశహరులు చేసిన యుద్ధములన్నియు నిజమైన ధర్మమును రక్షించుటకు, కొనసాగించుటకు మాత్రమే చేశారు. ఇవి అధికారము కొరకు చేసిన యుద్ధములు కావు. దౌర్జన్యముతో కాక ఆత్మ రక్షణ కొరకు చేయబడినవి. అల్లాహ్ తఆలా మార్గములో యుద్ధము చేయుము, కాని మీకు వ్యతిరేకంగా యుద్ధము చేయుచున్నవారికి విరుద్ధముగా క్రూరమునకు పాల్పడకుమని పవిత్ర ఖుర్ఆన్‌లో వ్రాసియున్నది. (అల్ బఖరహ్:91) మనము ముహమ్మద్ సల్లం గారి భవిష్యవాణీలను పరిశీలించినచో లేదా ముస్లిముల ఆరంభ విజయములను చూచినచో ఇస్లాం ఖడ్గ బలముతో ఒప్పించబడినదని లేదా ఖడ్గ బలముతో త్వరగా ఇస్లాం వ్యాపించినదని ఆరోపించుట పూర్తిగా బూటకమని స్పష్టమగును."

(An interpretation of Islam)

### ◈ రెండు తెలుగు రాష్ట్రాల అహ్మదీయులకు శుభవార్త ◈

మన ప్రియతమ ఆధ్యాత్మిక నాయకుడు, అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ రథ సారథి హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ మసీహ్ ఐదవ ఉత్తరాధికారి జుమఅ ప్రసంగపు సారంశము తెలుగులో అనువదించి మన జమాఅత్ వెబ్ సైట్ www.alislam.org లో పొందుపర్చడం జరుగుచున్నది. కావున ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేయుచున్నాము.

ఇట్లు
సంపాదకులు

(8వ పేజి తరువాత చదువగలరు)

☆ముహమ్మద్ అల్ హల్వా జీ - నాయిల్ అసోసియేషన్స్ ఆఫ్ అంటార్యూ అధ్యక్షుల వారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వెల్లడించిరి: నేటి సందేశం ద్వారా మనమందరం ప్రేమాభిమానాలతో కలసి మెలసి యుండాలి. ఎవరిని కూడ ద్వేషించకూడదు. ఒకవేళ మనము పరస్పరం ద్వేషించుకున్నచో ప్రపంచములో శాంతి నెలకొని యుండదనే విషయంను క్లుప్తంగా తెలుపడమైనది. నేను పార్లమెంట్‌లో మొదటి సారిగా హుజూర్ గారి ప్రసంగమును ఆలకించినప్పుడు పార్లమెంట్‌లో ఒక ముస్లిం నాయకుడు ఇంత అనర్గళంగా కూడా మాట్లాడగలడా! అని నేను ఆశ్చర్యపోయితిని. హుజూర్ గారిలో ఏ మాత్రం ఆందోళన కనిపించలేదు. పైగా ఎంతో ధైర్యముతో తమ ప్రసంగమును కొనసాగించిరి. ఫలితముగా ఈ బోధనలే స్వచ్ఛమైన ఇస్లాం బోధనలని ప్రజలకు నమ్మకం కల్గినది. నేడు జరుగుతున్న యుద్ధాల వలన కొన్ని శక్తులు పరోక్షముగా ప్రయోజనంను పొందుచున్నాయని కూడా హుజూర్ గారు తెల్పిరి. నేటి ప్రసంగంలో హుజూర్ గారు అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు అనే నినాదంను అనుసరించి ప్రసంగిస్తూ మనందరి ప్రణాళిక కూడ ఈ నినాదమే కావాలని ఆకాంక్షించిరి. వాస్తవానికి వారి ఆకాంక్ష కూడా న్యాయ సమ్మతమైనది. నేను 1980 నుండి అహ్మదియ్యా ముస్లింను కాని గత 10- 15 సంవత్సరాలుగా జమాఅత్ నుండి దూరంగా ఉన్నాను. కాని నేడు ఆధ్యాత్మిక వేత్తలతో అనుబంధమును కొనసాగించాలనే ఆకాంక్ష నాలో చెలరేగుచున్నది.

☆సాంట అల్వాయి- యుగెండా మదర్ చర్చికి చెందిన వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: ఖలీఫతుల్ మసీహ్ గారి నేటి ప్రసంగం క్షమాపణలు, మన్నింపులు మరియు ప్రపంచ శాంతి అనే అంశాలపై గలదు. సర్వ ధర్మాలు ఒకే దేవున్ని ఆరాదిస్తాయి, కాని వేరు వేరు నామాలతో పిలుచుకొంటాయని తెల్పిన విషయం ప్రత్యేకం. ప్రపంచ శాంతి కోసం మీరే అధికముగా ప్రయత్నించాలని హుజూర్ గారు ముసల్మానుల నుద్దేశించి ప్రసంగించడం నాకు ఎంతో సంతోషంను కల్గించినది.


☆సురెందర్ సిద్దు గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: హుజూర్ అన్వర్ గారు తమ ప్రసంగములో ప్రపంచ ప్రయోజనంను దృష్టి యందుంచుకొని ప్రేమా భిమానాలను గూర్చి చర్చించడంను ఎంతో వైభవోపేతమైన అంశంగా చెప్పకోవచ్చును.

☆ ఫిడల్ అనే ఒక విద్యార్థి తన అభిప్రాయమును ఈ విధముగా తెలుపెను: కార్యక్రమాలన్నియు, హుజూర్ గారి ప్రసంగం ఎంతో బాగున్నాయి. నా హృదయాన్ని ప్రభావితం చేసాయి. హుజూర్ గారిని కలుసుకోవడం ఎంతో అదృష్టముగా భావిస్తున్నాను, నా జీవితంలో ఎన్నడు మరచిపోలేని ఒక అద్భుతం ఈ రోజు జరిగినది.

☆ మరొక షియ్యా ముస్లిం విద్యార్థి తన అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించెను. హుజూర్ గారు ఇస్లాం మరియు ప్రపంచ శాంతి కోసం చేసిన ప్రసంగము నా ఆలోచనలకు పూర్తిగా అద్దం పట్టినట్లు గలదు. అంతేగాకా హుజూర్ గారి ముఖంలో ఒక చెదరని కలను, తేజస్సును నేను వీక్షించాను.

☆ గీర్త్ కాల్వే మరియు డీనా కాల్వే గార్లు కూడ తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చిరి: ప్రజలను మంత్ర ముగ్ధులను చేయునట్టి ప్రసంగం వారిది, ప్రతిరోజు ప్రపంచములో ఏర్పడుచున్న మార్పులకు ఈ ప్రసంగం ఒక దర్పణం.

☆☆☆☆☆



EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 16 MAR 2017 Issue No. 11

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

**ఖలీఫతుల్ మసీహ్ గారు ఉత్తములైనా ఇస్లాం మార్గదర్శకులు. హుజూర్ అన్వర్ గారు చర్చించిన విషయాలు, సూచించిన సూచనలన్నియు దైవాకాంక్ష ప్రకారమే గలవు. ఇతర ముస్లిం మార్గదర్శకులకు కూడ ఇలాంటి సందేశమును అందించాలి. హుజూర్ గారి సందేశము ఎంతో ప్రయోజనకరమైనది. ప్రపంచములో శాంతి, సామరస్యములు, ప్రేమాభిమానాలు విరజిల్లాలని కోరుకునే వారు ప్రపంచములో ఎవరైనా ఉన్నచో వారు కేవలం హుజూర్ గారు ఒక్కరే. నేను నా భావాలను వ్యక్తం చేయడానికి పదాలు దొరకడం లేదు.**

**హుజూర్ గారు ఇస్లాం మరియు ప్రపంచ శాంతి కోసం చేసిన ప్రసంగము నా ఆలోచనలకు పూర్తిగా అద్దం పట్టినట్లు గలదు. అంతేగాకా హుజూర్ గారి ముఖంలో ఒక చెదరని కలను, తేజస్సును నేను వీక్షించాను.**

**కెనడాలో గల అయివానే తాహిర్‌లో తేది 22 అక్టోబర్ 2017న నిర్వహించిన శాంతి సదస్సులో హుజూర్ అన్వర్ గారి ప్రసంగము ఆలకించిన తరువాత కొందరు అతిథులు తమ అభిప్రాయాలను వెల్లడించిరి. వాటిలో నుండి కొన్ని ఇచట పేర్కొనబడుచున్నవి.**

☆ ఫాద్రి చార్లెస్ అవ్‌లాంగూ గారు తమ అభిప్రాయమును వెల్లడించుతూ ఇట్లు తెల్పిరి: నాకు తెలిసినంత వరకు ఖలీఫతుల్ మసీహ్ గారు ఉత్తములైనా ఇస్లాం మార్గదర్శకులు. హుజూర్ అన్వర్ గారు చర్చించిన విషయాలు, సూచించిన సూచనలన్నియు దైవాకాంక్ష ప్రకారమే గలవు. ఇతర ముస్లిం మార్గదర్శకులకు కూడ ఇలాంటి సందేశమును అందించాలి. ఇతర ధర్మాలకు చెందిన వారి మత గురువులను కూడ రక్షించవలెనని ఇస్లాం ధర్మము ముస్లింలకు సూచించుచున్నది. ఇలాంటి ఇస్లాం బోధనలు నేను మొదటిసారిగా ఇక్కడే విన్నాను. హుజూర్ గారి ప్రసంగంతో నేను ఎంతో ప్రభావితున్ని అయినాను. సర్వ ధర్మాల మతగురువులు ఒకే వేదికపై చర్చాగోష్టి జరిపినచో తప్పక ప్రయోజనం చేకూర్చునని హుజూర్ గారి ఆకాంక్ష.

☆ ఎల్స్ మాల్టన్ అంటార్యూ గారు తమ అభిప్రాయమును వెల్లడిస్తూ ఇలా తెల్పిరి: నేను ఖలీఫతుల్ మసీహ్ పర్యటనను ఒక ప్రత్యేక కోణంలో చూస్తున్నాను. కొన్ని నెలల క్రితం యు.కే వార్షిక సభలో ఆ తరువాత కెనడా వార్షిక సభలో ఆ తరువాత హుజూర్ గారు పార్లమెంట్‌ను సందర్శిస్తూ ప్రధాన మంత్రి గారితో భేటి అయినప్పుడు నేను కూడ హుజూర్ గారితో ఒక్కసారి కలుసుకోవాలనే ఆకాంక్ష నా హృదయంలో కల్గినది. కాని అది నేడు నెరవేరినది. హుజూర్ గారి సందేశము ఎంతో ప్రయోజనకరమైనది. ప్రపంచములో శాంతి, సామరస్యములు, ప్రేమాభిమానాలు విరజిల్లాలని కోరుకునే వారు ప్రపంచములో ఎవరైనా ఉన్నచో వారు కేవలం హుజూర్ గారు ఒక్కరే. నేను నా భావాలను వ్యక్తం చేయడానికి పదాలు దొరకడం లేదు.

☆ హైడి మెంటోరి రిటైర్డు టీచర్ తమ అభిప్రాయమును వెల్లడిస్తూ, ఇలా తెల్పిరి: ఖలీఫతుల్ మసీహ్ గారితో భేటి అయిన తరువాత నా ఉద్వేగానికి హద్దులు లేకుండా పోయాయి. హుజూర్ గారి శాంతి ప్రదమైన సందేశముతో నేను ఎంతగానో ప్రభావితున్ని అయినాను. మనము హుజూర్ గారి సందేశమును ఆలకించి, ఆచరించ దలచినచో హుజూర్ గారే మనకు మార్గదర్శకులు గా నిలిచెదరు.

☆ గ్రేగ్ కెనడి గారు తమ అభిప్రాయమును వెల్లడించుతూ ఇట్లు తెల్పిరి: నేను ఈ రోజు నా సోదరితో ఈ కార్యక్రమానికి హాజరైనాను. ఎందుకనగా నా సోదరి గత కొన్ని రోజుల క్రితమే ఇస్లాంను స్వీకరించినది. కావున జమాఅత్ అహ్మదియ్య బోధనలు ఏవిధముగా ఉన్నాయో తెలుసుకోవడానికి నేను వచ్చాను. హుజూర్ గారి సందేశమును విన్న తరువాత నా ఆనందానికి అవదలు లేవు. నా సోదరి ఇంతగా ఆదరించే, తోడుగా నిలుచే, ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహించే వారిలో ఒకరుగా ఉన్నారు. నేను నేర్చుకున్న ఈ విషయాలను ఎన్నడు మర్చిపోలేను.

☆ సోజన్ ఫైయినల్ మాజి మేయర్ ఆఫ్ బ్రెంప్టన్ గారు తమ అభిప్రాయమును వెల్లడిస్తూ ఇట్లు తెల్పిరి: నేను జమాఅత్ అహ్మదియ్యను గత 30 సంవత్సరాలుగా చూస్తున్నాను. ఖలీఫతుల్ మసీహ్ పాల్గొన్న కార్యక్రమములన్నింటిలో నేను కూడ పాల్గొన్నాను. నేటి కార్యక్రమములో కూడ నన్ను ఆహ్వానించడంను నేను నా అదృష్టముగా భావిస్తున్నాను. హుజూర్ గారి సందేశము ఎల్లప్పుడు శాంతి సామరస్యములను కల్గియుంటుంది. అంతేగాకా అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు అను నట్లుగా కూడ యుండును. నేను ప్రజలకు ప్రత్యేకించి అల్లాహ్ సందేశమును అవగాహణ చేసుకోని వారికి తెలుపునది ఏమనగా, ఇది కేవలం శాంతి సామరస్యాలతో కూడిన సందేశము. ఇందులో ఎవరికి కూడ అనగా జంతువులకు, పశు పక్షాదులకు ఎలాంటి హాని తలపెట్టు అంశం లేదు. మనందరి కోసం ఇది అల్లాహ్ సందేశము.

☆ రెవండ్ రెబర్ట్ లాయల్ గారు తమ అభిప్రాయమును వెల్లడిస్తూ ఇట్లు తెల్పిరి: నేటి ప్రసంగంతో నేను చాలా ప్రభావితున్ని అయినాను. ఇందుకు కారణం హుజూర్ గారి సందేశం. ఆ ప్రసంగం కేవలం ప్రేమాభిమానాలతో మాత్రమే కూడియున్నది. ఈ సందేశం ఒక ప్రత్యేక జాతి, ప్రాంతము, ఒక నిర్ణయిత సమయానికే పరిమితం కాకుండా, ప్రపంచ ప్రజలందరికి మరియు అన్ని కాలములకు అనుకూలమైన సందేశము. ప్రపంచములో ఎన్నో అసత్య కథనాలు ప్రచారంలోకి తీసుకవచ్చి భయము, ఆందోళన రెండింటిని వ్యాపింపజేసారు. కాని మనందరి మధ్య ఏకాభిప్రాయము కుదుర్చు ఎన్నో విషయాలు గలవని, బేధాభిప్రాయాలు గల విషయాలు అతి తక్కువగా కలవనే విషయం నేటి సందేశములో తెలుపబడినది. ఇది ఎంతో సంతోషకరమైన విషయం. ఈ విషయాన్ని మనమందరము వ్యాపింపజేయాలి.

☆ డాక్టర్ ఈ ఇయాన్ బర్క్ సీ.పీ పార్టి ఒంటార్ యూవిప్రొప్రెజెంటిట్యూవ్ తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియు జేసిరి: హుజూర్ గారిని గూర్చి నేను సదుద్దేశమును కల్గియున్నాను. హుజూర్ గారి ప్రసంగం ఎంతో శక్తివంతమైన ప్రభావంను కల్గి యున్నది. వారి సందేశము ప్రేమ, అభిమానం, న్యాయము, ధర్మము వెం॥ అంశాలతో కూడి యున్నవి. హుజూర్ గారి ఈ సందేశం అధికముగా వ్యాపించాలనేదే నా ఆకాంక్ష.

☆ అల్మా టొరాంటోకు చెందిన ఒక ఉపాధ్యాయులు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: ప్రపంచమంతటికి హుజూర్ గారు శాంతి సందేశమును అందించడం ఆనందించ దగిన విషయం. ఈ సందేశము కేవలం ముసల్మానుల వరకే పరిమితం చేయకుండా ప్రపంచ జాతులందరికి అందించిరి. ప్రపంచ పరిస్థితులను మనము పరిశీలించినచో హుజూర్ గారి ప్రసంగం ఎంతో ప్రయోజనాత్మకముతో కూడుకున్నదని తెలుపవచ్చును. ఈ సందేశమును అందరు ఆలకించాలి అనునదే నా కోరిక.

☆ మాస్కోజనూబాల్ - కేథలిక్ స్కూల్‌లో ఉప ప్రధానోపాధ్యాయుల వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: ఇలాంటి ప్రభావ వంతమైన ప్రసంగములను ఆలకించే అవకాశం అభించినచో నేను వెంటనే అక్కడికి చేరుకుంటాను. ఖలీఫతుల్ మసీహ్ గారి ప్రసంగములో ఎన్నో విలువైన సూచనలు గలవు. వాటిని నేను కూడ ఆమోదిస్తున్నాను. ఈ కార్యక్రమములో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంను కల్గించింది.

(7 వ పేజి లోని రెండవ కాలమలో చదువగలరు)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz